# లోకం పోకడ

—తూములూరి పార్థసారధి

వాట్!

ఈజిట్ ట్రూ?

ఎగిరి గంతేశాను

ప్రసాదుకు ఉద్యోగం వచ్చిందంటే ముక్కు మీద వేలేసుకున్న వాళ్ళలో నేనొకణ్ణి సంతోషించిన వాడిని కూడా అనిచెప్పాలి ఎందుకంటే యీ జమానలో కొలువుసంపాదించాలంటే తెలీదా మరి? ఎవరో ఒకరి ఆశీర్వాద బలంచేత కార్యాన్ని సాధించాలనుకునే నమ్మకం నాకు పూర్తిగా లేకపోలేదు ఎవిధమైన బలగమూ లేనివాడు అడ్డమైన వాళ్ళంటూపడిచావాలి! అంతేగా మరి!!

ప్రసాదుకు యీ వుద్యోగం యెలా వచ్చింది? అనుకుంటూ ఫోర్ స్క్వేర్ సిగరెట్టుని ముట్టించాను దాంతోవచ్చే పొగలుదట్టంగా కమ్ముకుని మెల్లమెల్లగా విడిపోతున్నాయ్, పైపైకి

ప్రసాదుకీ, నాకూ వున్న స్నేహం యీనాటిదికాదు. షుమారుగా పది, పదిహేనేండ్లబట్టి వాడు పుట్టి యిరవయి అయిదేండ్లనుండి దేశాన్నుద్ధరిస్తున్నాడు

బి. యస్సీ వరకూ యిద్దరం శ్రద్ధగా పళ్ళుగగ్గరపెట్టుకొని, యీ కాలం కాలేజీ స్టూడెంట్లమాదిరిగా కాలేజీ అమ్మాయిలవంక కన్నయినా వేయక చదువుకుని పాసయిపోయాం బుద్ధిమంతులమనిపించుకున్నాం ప్రేమపిచ్చిముదిరి అమ్మాయిలను గాఢంగా ప్రేమించి యెన్నిసార్లు పరీక్షల్లో పల్టీలుకొట్టడం లేదు? విద్యార్థుల్లో ప్రణాళికల మీద ప్రణాళికలు రడీగా వుంటున్నాయి మరి వాటిపై ఆశపెట్టుకున్న వారిగతేం కాను? ఎంతమంది అబలలు ప్రేమ వలయంలో చిక్కుకుని బలి కావడంలేదు సమాజంలోని అనేక ప్రశ్నలలో యివి కొన్ని సరే అట్లావుంచండి.

తర్వాత నేను ట్రైనింగయి హనుమకొండ హైస్కూల్లో మాస్టారుగా చేరిపోయా ప్రసాద్ మాత్రం మళ్ళీ ఎం ఏ చేసి (ఎందుకో యేమో?) ఆంధ్రా యూనివర్సిటీనుంచి బంగారంలాంటి ఎం ఏ. సర్టిఫికెట్టుని సంపాదించాడు దానికేంతో విలువుందని వాడివుద్దేశం కాబోలు!

వాడు యెమ్మే పట్టాను పుచ్చుకున్నాడంటేతే వూరిమీద పడతాడని నాకనుమానం వచ్చింది దీన్నిపుచ్చుకుని మ్మే...మ్మే అనుకుంటూ యెవరిముద్దించటానికి? తనకే దానికి బాగుచేసుకోటానికా అని నా డౌటు) అదికాకుండా యెమ్మే యింగ్లీషులిటరేచర్ పీడి మొహం పీకానూ! గ్రామరులో చిన్న ప్రశ్న లేస్తే చాలు, కాలికి బుద్ధిచెప్పేఘటం, ఇంక రేపు కాలేజీక్లాసులో పాఠమేం వెలగబెడతాడు? లెక్చరర్ పోస్టొచ్చిందని చాలా బాగా రాశాడు, ఏడవక పోయాడూ? అని యే సవాలజూ సాగనుకున్నానో మరోసారి వుత్తరాన్నిచదివి, అటూయిటూతిప్పి, తొంగిచూస్తున్న రూపాయినోటును సవరిస్తూ నెలాఖరు కాబట్టి జేబులోకి మడిచిపెట్టాను

రూంకి తాళంవేసి చౌరస్తాకెళ్ళ దారి మళ్ళించాను కంకరరోడ్డు అక్కడక్కడా గతుకులు, గతుకులతో వుండి దేశప్రగతికి అడ్డంపడుతోంది కారూ, లారీలూ వేగంగాముందుకు దూసుకు పోతుంటే దుమ్మూ, గట్రావచ్చిపోయే జనం కళ్ళల్లో పడ్తోంది. వాళ్ళ ఖర్మ కాబోలి!

అరేయ్, సుందరం

.................

సుందరం

రెండోసారి వచ్చిన పిలుపుకి వెనక్కిచూచి తపీమని ఆగిపోయా, సడన్ బ్రేక్ వేసిన కారులాగా.

ప్రక్కనే హోటల్ రోడ్డునుంచి మాస్కూల్లోనే పనిచేసే యాదగిరి తారసపడ్డాడు వాడిమొహం, నాకు కారుమబ్బులా వుంటాడు

ఎక్కడికి...చౌరస్తావరకా!

అన్నాడు యాదగిరి అవునన్నట్టు తలూపాను

ఇద్దరం కలిసి అక్కడికి చేరుకున్నాం. ఎదురుగా పూర్వప్రతిష్ఠ పోగొట్టుకున్నా పోసి పోతూకనిపించే 'వెంకటేశ్వర విలాస్' కాఫీ హోటల్లోకి పోయాం. హోటళ్ళని బాగుపరిచే వాళ్ళలో నేం కూడా రెగ్యులర్ కస్టమర్స్ రోల్లో వున్న వాళ్ళం! మమ్మల్ని ఆహ్వానించటం వలవాడి పుణ్యమాఅంటూ ఆహోటలో సర్వర్లందరూ కొద్దిగాకనిపెట్టుకుని జాగ్రత్తగా చూసుకుంటుంటారు ఒక్కగావుకేక పెట్టామంటేచాలు, పట్టుమని అక్కడున్న పదిమందీ రౌండు టేబులు

(తరువాయి 18వ పేజీలో)

# లోకంపోకడ

[7వ పుటనుండి]

ముందు పోజరవుతారు, కీలకమైన పనులని పరిష్కరించే పెద్దమనుష్యుల్లా

దగ్గరలోవున్న బాగాపరిచయంగల సర్వర్ మోహాన్ని ఆహ్వానించాను ఇంతోటి విగ్రహందగ్గరికొచ్చింది మల్లెపూలలాగా తెల్లటిపాంటూ, షెటిల్లచొక్కా తొడిగాడు. రోజూనూ అప్పుడప్పుడు టోపీ పెడుతుంటాడు!

వన్ బైటూ స్ట్రాంగ్ కాఫీ, పంచదార తక్కువగా వేసి పట్రమని చెప్పాను, నాఆర్థికస్తోమతును తెలియజేస్తూ పరిచయమున్న మొహం కనుక!

యాదగిరీ, నేనూ స్కూలు హెడ్మాష్టర్ని గురించి, మానేజిమెంటను సరిస్తున్న రకరకాల పాలసీలను గురించి పిచ్చాపాటిగా మాట్లాడుకున్నాం.

మొన్నిమధ్యన కొత్తగా చేరిన రెడ్ ఛాప్ శంకరావువిషయాన్ని కూలంకషంగా చర్చించుకున్నాం. ఇంతకీ మేం నిర్ణయించుకున్న దొక్కటే ఒకటి శంకరావు మంచి రికమెండేషన్‌తో వచ్చాడట అని యెవరో అన్న సంగతి అదీ సంగతి.

నిజంగానే అదృష్టంరా

అంటూ కాఫీ ముగించి వక్కపొడిని నములుతూ బయటికొచ్చాను నేను మా యాదగిరితో రెడ్డిపాన్ షాపులో సిగరెట్టు కొనుక్కుని రూంకి బయల్దేరాం యాదగిరి హాస్పటల్ రోడ్డువరకొచ్చి వెళ్ళొస్తానంటూ చెప్పిపోయాడు.

నేనుగది కొచ్చేటప్పటికి ప్రసాదు సూట్‌కేసుతో ప్రత్యక్షమయ్యాడు కనీసం లెటరన్నా రాస్తే స్టేషనుకిపోయివుండేవాడిని. అవింధగా వున్నట్టుండి వూడిపడతాడని అనుకోలేదుమరి బయటికి వచ్చినప్పుడే రావాలా?

ఏరా యెప్పుడు రావటం? అన్నాను

అర్ధగంటయింది. అని ముక్తసరిగా జవాబు చెప్పి రూంనీ ఆవరి నరాలనీ శల్యపరీక్ష చేయటం మొదలెట్టాడు వాడికలవాటేలెండి! బుద్ధి పోనిచ్చాడు కాదు.

ఏ రైలుకేం? అని నానుండి మరోబుల్లిప్రశ్న

ఏం రైళ్ళో యేమిటో నాయినా? గంటలకి గంటలులేటు, అని బయలు పెట్టాడు చాపుకబురుచల్లగా, రైలుప్రయాణాన్ని వివరిస్తూ

గది తలుపు తీసి సూట్‌కేసుతో లోపలికిపోయాం. వాడు మొహంకడుక్కుని, స్నానంచేసొచ్చాక హోటల్‌నుంచి తెప్పించిన క్యారియర్ భోజనాన్ని ముగించాం

ప్రసాదు హిస్టరీ చెప్పటం అసమంజసం కాదనుకుంటాను. ఈడు తెలియనివయస్సులోనే తండ్రిపరంధామయ్య పరలోకానికిపోయాడు తననీ, అక్కల్నిద్దరినీపెట్టుకుని సంసారాన్ని నెట్టుకొస్తోంది. సుభద్రమ్మ పరంధామయ్యచచ్చిపోయేటప్పటికి మూడెకరాల పొలముండేది ఆవిడ యెకరన్నరపొలాన్ని బాగా సొమ్ముచేసుకుని యిద్దరకూతుళ్ళ పెళ్ళిచేసింది. ప్రసాదుస్కూలుఫైనల్ పరీక్ష ప్యాసయ్యాడు. ఉన్న ఆ ఒక్క ఆధారం తల్లికూడా గుటుక్కుమంది.

సుభద్రమ్మ పెద్దకూతురు వరలక్ష్మి చిన్నప్పటినుంచి గారాబంగా పెరిగింది. ఏలూరుదగ్గర పాతికెకరాల మంచిమాగాణి పొలమున్న వెంకట్రావుకిచ్చి అంటగట్టింది వరలక్ష్మి వెంకట్రావులపని బాగానే వుంది. సుభద్రమ్మమీద యేమీ ఆశలు పెట్టుకునేవారు కారు పాపం! ఏముందీ ఆవిడదగ్గర?

శారదను రమణమూర్తికిచ్చి యెంతోవైభవంగా వివాహంచేసిందని అనుకుంటూవుంటారు, గుంటూరులో తెలిసిన బంధువులు రమణమూర్తికి అక్కడే పొగాకుకంపెనీలోపని నెలకు నయాపైసలతో కలిపి నాలుగువందలనలభై యొక్క సలొస్తుంది జీతం పైన అదాయంతో? మూర్తికి వేరే పొలమేం లేదు ఇద్దరు బిడ్డలతండ్రి.

చిన్నప్పటి నుంచి శారదంటే ప్రసాదుకు చనువుండేది సుభద్రమ్మ పోయినప్పటినుంచి,అంటేయింటర్

ఇమిటాల్
ఆయుర్వేద రసాయనయోగము
బలమును, రక్తవృద్ధిని కలిగించును
జీర్ణశక్తిని పెంపొందించును
220 మి.లి. సీసా రు 6-75
ఆయుర్వేదములో రక్తపోటు, గుండెదడ, ధాతునష్టము మొదలగు వాటికి మంచి ఔషధములు గలవు
వివరములు తెలిపినవారికి సలహాలు ఇవ్వగలం,
ఇండియన్ మెడిసన్ (సేల్సు) హౌస్
విజయవాడ-2.

# లోకంపోకడ

మొదలుకుని, ఒక్క గొమ్మెత్తప్ప అంతా తనచిన్నక్కయ్యదగ్గరే వుంచివదిలాడు ఎమ్మెకోసం మిగిలిన యెకనన్నర పొలంతోనూ అర యెకరాన్నమ్మి, గవర్నమెంటు ఇచ్చిన స్కాలర్‌షిప్పుతో అవుసనిపించాడు, మిగిలి దిక బోడి యెకరం ప్రస్తుతం నిరుద్యోగయి పీధన పడిన పోస్టుగ్రాడ్యుయేట్!

నేనే అందుకున్నాను—

మీచిన్నక్కయ్యా, బావా కులాసాయేనా? అనియెంతోఅభిమానంగా

ఊఁ... అవునన్నట్లుతలూపాడు

ఇంతలో హోటలుబాయ్‌వచ్చి క్యారియర్ (ఖాళీచేసిన) తీసుకుని చక్కావెళ్ళిపోయాడు.

ప్రసాదు మరునాడే ఉద్యోగంలో చేరాలనిచెబితే నేను కాదనలేకపోయాను, నాకు తెలుసు. తెలియకపోతేనేగదా! నేనూ యిటువంటి అవస్థలు పడినవాణ్ణేకాబట్టి జీవనోపాధిపొరకు బాధలుపడే ఈకరువు కాలంలో సామాన్య కుటుంబీకుని ఆరాటం, ఆపత్రయం చెప్పనక్కరలేదనుకుంటాను. అధికధరలమధ్య భరింపలేని పన్నులమధ్య సతమతమవుతుంటుంది. మధ్యతరగతి మందహాసం.

ప్రసాదు తానున్నానని తెలిసి వచ్చినందుకొకవిధంగా సంతృప్తిపడ్డాను ఇంతతొందరగానే వెడతానంటం నాకుబోల్డువిచారాన్నికల్గించింది చేయగల్గిందేముంది? ఉన్న టయిమునే ఎంగేజ్ చేద్దామనుకున్నాం. వెయ్యిస్థంభాలగుడి, భద్రకాళీగుడి మొదలయినవాటినిచూసేసి త్వరగా రూంకొచ్చేశాం. తర్వాత సినిమాకిపోయి తిరిగొచ్చేటప్పటికల్లా గోడగడియారం తొమ్మిది గంటలు కొడ్తోంది, మిల్సుచేసి ఇద్దరం ఖాజీపేటస్టేషనుకి బయల్దేరాం. జంక్షనుకావటమ్మూలాన ప్రతిరైలూ సుమారుగా ముప్ఫయి నిమిషాలపైనన్నా అగుతుంది.

పూరీప్యాసింజరు అక్కడికి నడిరాత్రికొస్తుంది హైదరాబాదుచేరేసరికి తెల్లారుతుంది.

రైలింకా అర్థగంటలోవస్తోందని పదేపదే చేస్తున్నసూచనలకి చెవులు గింగురుమంటున్నాయ్ రైల్వేల ప్రజాసేవనిగురించిమెచ్చుకోకుండా ఉండలేకపోయామనుకోండి!

ప్లాటుపారమ్మీదతిరిగేజనం వేసే ఉమ్ములు లైట్లకాంతిలో ధగ ధగ మెరుస్తున్నాయి. అరటిపండ్లతొక్కలమీద పడ్డఒకముసలాయన ప్రక్కనేఎవరన్నావున్నారేమోననిఅటూ ఇటూచూసి ధోవతిసరిచేసుకుంటూ వుడాయించాడు. ఎదురుగా బుక్‌స్టాలుదగ్గరేదో కొద్దిమందివున్నారు వీక్లీలుకొనకుండానేసగంపైనపారాయణంచేస్తున్నారు: ఒకళ్ళో ఇద్దరో సినిమాబొమ్మలతో కలిపి మరీనూ! రసికప్రియులు వాళ్ళ కవసరమైన పుస్తకాలేవో ఒకటో రెండో కొనుక్కునిబయటపడ్డారు. పాపం!

నేనూ, ప్రసాదూవుద్యోగాలలో వుండే సాధకబాధకాలనుముచ్చటించుకుంటున్నాం వాడి జాబ్‌విషయం వాడికే సరిగ్గా తెలియదు ఇంకా నాకేంచెబుతాడు? కానీ ఒక్కటిమాత్రం ఖాయం. ఉద్యోగం వచ్చింది—చేరబోతున్నవాడు. నిరుద్యోగికానివాడు

గతాన్నివదలి, వర్తమానంలోకి అడుగుపెడుతున్నదానిలా ప్యాసింజరురైలు హడావిడిగా కర్ణకఠోరంగా కూతలువేస్తూ స్టేషనులోకి వచ్చింది. ప్రసాదుని బండిలో ఎక్కించాను కొంతసేపటికి రైలు కదలటంతో టాటా చెప్పి రూంకి చేరాను.

మర్నాడుఉదయం స్కూలుకు పోతున్నసమయంలో పోస్టుమాను పత్త్రాన్ని పడేశాడు. ఆత్రంగా తీసుకునిచదవటం ప్రారంభించాను. హైదరాబాదుకి క్షేమంగానే చేరినట్లు, డ్యూటీలో చేరినట్లూవ్రాసిన దానికి సంతోషించకపోలేదు. చిట్టచివరగావున్న వాక్యం నన్నెంతో గాభరాపెట్టిందీ

"తాను రెండునెలలుమాత్రమే అక్కడ పనిచెయ్యాలట!" అని ప్రసాదు వ్రాయడం జరిగింది దానర్థం యింకెక్కడన్నా తర్వాత చూసుకోమనేగా? ఇది దానికి సరిపడే లాజిక్

వారం, పదిహేనురోజులకు ప్రసాదు దగ్గర్నుండి యింకోవుత్తరం వచ్చింది, దాంట్లో ఒక చిదంబర రహస్యాన్ని వెల్లడించాడు తనను యాక్చువల్‌గా అప్పాయింట్‌చేసుకున్నపోసులో యింకెవర్నో వేసి, అక్కడే పనిచేసే కొలీగ్‌చేతరెండు నెలలు సెలవుపెట్టించారట.

పొద్దుగంటవరకు అలాగే వుండిపోయా, శిలాప్రతిమలాగా చేతిలోనుంచి వుత్తరం క్రిందికిజారిపోయింది ప్రసాదుకి చక్కని ఉద్యోగమొచ్చిందంటే సంతోషించిన నేనింకా వాడివిషయంలో దేన్నిఆశించాలి చెప్పండి!

ఇదీ లోకం పోకడ!!

ఇదేనా లోకం!!!